ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 14-06-2026 పేజీలు : 16

## మర్పల్లిలో పత్తి విత్తనాలు
## నాణ్యమైనవేనా..?



9 పేజీలో

# బీఆర్ఎస్, బీజేపీలు లోలోపల ఒక్కటే

- దొంగే దొంగ అన్నట్లుగా బిజెపి - బీఆర్ఎస్ నాటకాలు
- సింగరేణికి వేల కోట్ల నష్టం చేసింది బీఆర్ఎస్సే
- కోల్ బ్లాకుల వేలంలో పాల్గొనకుండా సింగరేణిని నిర్వీర్యం చేశారు
- గద్దల్ని, డేగల్ని, దళారుల్ని సింగరేణిలో అడుగుపెట్టనివ్వం
- సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి
- సింగరేణిలో 335 మందికి కారుణ్య నియామకాలు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



8 పేజీలో...

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13, (విజన్ ఆంధ్ర ) : సింగరేణి సంస్థను బతికించుకుంటామని కార్మికులను రక్షించుకుంటామని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం నాడు మంచిర్యాలలో శంకరిని సంస్థలు 335 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి-బిఆర్ఎస్ పార్టీలపైన నిప్పులు చరిగారు. రెండు పార్టీలు బయటకి కొట్లాడుతున్నట్టు నటిస్తూ లోలోపల ఇద్దరు ఒకటిగా మారిపోయి ప్రజలను మోసం చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సింగరేణి సంస్థలోని డిపెండెంట్ ఎంప్లాయిస్ సమస్యలపై స్పందిస్తూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. ఎంతో మంది కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్నారు. వారి దరఖాస్తులను త్వరలోనే పరిశీలించి, అర్హులైన వారందరికీ ఇదే విధంగా బహిరంగ సభ ఏర్పాటు చేసి నియామక పత్రాలు అందిస్తామని ప్రకటించారు. సింగరేణి యాజమాన్యాన్ని ఈ దిశగా సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఆదేశించామని అన్నారు.

సింగరేణిని ఏ శక్తుల చేతుల్లోకీ వెళ్లనివ్వం!

ప్రజా ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని సింగరేణిని దోపిడీ చేసే ప్రభుత్వం కాదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, సిఎల్పీ లీడర్‌గా ఆదిలాబాద్ జిల్లాలో చేసిన సుదీర్ఘ పాదయాత్రను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

## బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం



9 పేజీలో...

## నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు
### -మల్కాజ్‌గిరి ఎస్ఓటీ టీమ్

- రూ. 30,00,000/- విలువైన 12,800 నకిలీ పత్తి విత్తనాల పాచ్‌లు, 2,000 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం,
- మల్కాజ్‌గిరి సి పి,సుమతి,




7 పేజీలో...

# చొప్పకట్లపాలెంలో రెండు చేసి పంపు బోర్ల మరమ్మత్తులు



బోనకల్: జూన్ 13 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం రెండు బోర్ వెల్స్ రిపేర్ చేశారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయం, ఎస్.సి కాలనీలో మర్రి వీరబాబు ఇంటిదగ్గర బోర్ పంపులు గత కొంత కాలంగా మరమ్మతులు లేకపోవడంతో ఉపయోగం లేకుండా మూలన పడ్డాయి. ఈ రెండింటినీ మరమ్మతులు చేసి వాడకంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లా కొండలరావు, బీ.ఆర్.ఎస్ గ్రామ నాయకుడు కాటేపల్లి చంద్రశేఖర్, సిపిఎం ఒకటవ గ్రామ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, కమిటీ సభ్యులు సాతెల్లి ఈశ్వరాచారి, పూజారి వజ్రాల రాధాకృష్ణ,శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, గ్రామస్తులు ఏడునూతల నేతాజీ, పునులూరి, వెంకటేశ్వర్లు,మండెపుడి మోహన్ రావు, కొర్లపాటి జోగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది బోయన సుధాకర్, కొత్తపల్లి రమేష్, షేక్ హస్సాన్ సాహెబ్, మిషన్ భగీరథ వాటర్ మెన్ అబ్బూరి ప్రసాద్, మెకానిక్ నిమ్మతోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ఎక్సలెంట్ విద్యా కుసుమం....

**- పోటీ పరీక్షలలో ముందువరుసలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు...**

**- మొన్న పాలిసెట్లో 72వ స్టేట్ ర్యాంక్ సాధించిన త్రిశాంత్...**

**- నేడు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన డి. షణ్ముఖ ప్రియా..**

**- విద్యార్థినిని సత్కరించి అభినందనలు తెలిపిన చైర్మన్ యూసఫ్ షరీఫ్...**

పినపాక, జూన్ 13(విజన్ ఆంధ్ర): కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా.. విద్యార్థి పట్టుదల ఉపాధ్యాయుడి నాణ్యమైన బోధన ఈ రెండు కలిసిన వేళ లక్ష్యం తమ చెంతకు చేరుతుంది. దీనికి నిదర్శనమే ఎక్సలెంట్ భాషా హై స్కూల్ వ ప్రతి పోటీ పరీక్ష లోను మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ అని విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు. మొన్నటికి మొన్న పాలిసెట్లో త్రిశాంత్ స్టేట్ 72వ ర్యాంకు సాధించిన విషయం మరువక ముందే నేడు వెలువడిన త్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఆర్ జి యు కె టి బాసరలో సీటు సాధించిన డి షణ్ముఖ ప్రియ. ఆమెను అభినందించి ఘనంగా సత్కరించిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, గబ్బర్, బండారు నరేంద్ర, ముక్కు వెంకట నర్సారెడ్డి , ప్రిన్సిపల్ అంకం సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీ లో సీటు కోసం రాష్ట్రం నలుమూలల నుండి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పోటీ పడుతుంటారు. కారణం ఒక్కసారి ఇందులో సీటు సాధిస్తే ఆరు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించే బయటికి వస్తారు అనేది అక్షర సత్యం. పినపాక మారుమూల ప్రాంతంలో బట్టి విధానానికి స్వస్తి పలుకుతూ ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడానికి పోటీ పరీక్షల్లో వరస ఫలితాలే నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ప్రతి పోటీ పరీక్షలో తమ విద్యార్థులను ముందు వరుసలో నిలబెడుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు విద్యావంతులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.

# నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులపై కఠిన చర్యలు..!

## - రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి: సేవాలాల్ సేన

టేకులపల్లి జూన్ 13 (విజన్ ఆంధ్ర) ఖరీఫ్ సీజన్‌లో నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు, నకిలీ పురుగుమందులతో రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ హెచ్చరించారు. రైతులు నష్టపోయినట్లు ఫిర్యాదులు అందితే సంబంధిత డీలర్లు, షాపు యజమానులు, తయారీ కంపెనీలను బాధ్యులను చేస్తూ చట్టపరంగా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు సేవాలాల్ సేన వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా కంప్యూటర్ బిల్లు తీసుకోవాలని, నాణ్యత కలిగిన ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని సూచించారు. తక్కువ ధరలకు లభిస్తున్నాయనే కారణంతో తెలియని ప్రాంతాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. గ్రామాలు, మండలాల్లోని గుర్తింపు పొందిన వ్యవసాయ దుకాణాల నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పంట నష్టం జరిగినప్పుడు బిల్లు ఉంటే కంపెనీలను ప్రశ్నించే హక్కు రైతులకు ఉంటుందని పేర్కొన్నారు. బయటి ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన విత్తనాల వల్ల నష్టం జరిగితే బాధ్యులను గుర్తించడం కష్టమవుతుందని, స్థానికంగా కొనుగోలు చేస్తే డీలర్లు, కంపెనీలు, సంబంధిత అధికారులను నిలదీయడం సులభమవుతుందని అన్నారు. నాణ్యమైన విత్తనం రైతుకు భరోసా.. నకిలీ విత్తనం రైతుకు నష్టం అని పేర్కొంటూ, రైతులందరూ అప్రమత్తంగా ఉండి బిల్లు తీసుకుని, స్థానిక గుర్తింపు పొందిన దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని ధరావత్ కృష్ణ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ వంద పడకలఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ డైట్ కాంట్రాక్టు టెండర్ లో అవకతవకలు..

౨..



భూపాలపల్లి జిల్లా జూన్ 13 ( విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలో వందపడకల ఆసుపత్రిలో మరియు మెడికల్ కాలేజీలో డైట్ కాంట్రాక్ట్ అక్రమాలపై విచారణ జరపాలి భూపాలపల్లి: భూపాలపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టుల కేటాయింపు, డైట్ టెండర్ల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయని కప్పల రాజేష్ ఆరోపించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు సమాచార హక్కు చట్టం (ఆ×) కింద దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా వైద్యురాలు తన అధికారాన్ని ఉపయోగించి ఆసుపత్రి పరిపాలనపై ప్రభావం చూపుతూ, డైట్ కాంట్రాక్టులను తన భర్త కు అనుకూలంగా మళ్లించారని ఆయన ఆరోపించారు. డైట్ టెండర్లకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే తెలుసుకుని, బినామీల పేర్లతో టెండర్లు వేయించి కాంట్రాక్టులనుదక్కించుకున్నారని పేర్కొన్నారు. నిరుపేదలకు నిరుద్యోగులకు దక్కాల్సిన ఉపాధి అవకాశాలు కొందరి చేతుల్లోకి వెళ్తున్నాయని రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. డైట్ కాంట్రాక్టుకు సంబంధించిన బిల్లులు, రోగుల సంఖ్య, ఖర్చుల వివరాలు బ్యాంకు లావాదేవీలపై సమాచారం కోరుతూ ఆర్టీఐ కి దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, భూపాలపల్లి మెడికల్ కాలేజీలో మహిళ వార్డెన్ గా కూడా విధులను నిర్వహిస్తున్నారు అక్కడి డైట్ కాంట్రాక్టుల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకొని గత మూడు సంవత్సరాలుగా డైట్ కాంట్రాక్ట్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ పై విద్యార్థుల ద్వారా ఆహారం నాణ్యతపై ఫిర్యాదులు చేయించి, ఆ కాంట్రాక్టర్ ను తొలగించేలా చర్యలు చేసారని అనంతరం మెడికల్ కాలేజీలో కొత్త టెండర్ ప్రక్రియ నిర్వహించి, మళ్లీ తన భర్తకు అనుకూలంగా కాంట్రాక్టు దక్కేలా చేసారని ఆరోపించారు. టెండర్ ప్రక్రియలో జోక్యం చేసుకుని ఇతర అర్హులైన అభ్యర్థులకు అవకాశం లేకుండా చేశారని రాజేష్ తెలిపారు. ఈ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్, సంబంధిత వైద్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కప్పల రాజేష్ జిల్లా కలెక్టర్ కు ఆర్టీ ఐ సమాచార హక్కు ద్వారా విచారణ జరిపాలని నకిలీ ధ్రువ పత్రాల సృష్టించి అక్రమంగా టెండర్ చేజిక్కించుకున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కప్పల రాజేష్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే సింగరేణి ని దోచుకున్నారు

భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు, కే టీ ఆర్ పై ఎమ్మెల్యే గండ్ర తీవ్ర విమర్శలు చేశారు. సింగరేణి సంస్థను పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ దోపిడీ చేసిందని ఆరోపించిన ఆయన,కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మ కై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు.సింగరేణి కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేల సమావేశంలో కారుణ్య నియామకాలపై ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారని,నేడు మంచిర్యాల జిల్లాలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

నిజాన్ని అబద్ధం , అబద్ధాన్ని నిజం చేయడం ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబం లోనే పుట్టిందని అన్నారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో సింగరేణి నీ సర్వ నాశనం చేశారని అందిన కాడికి దోచుకుని దొంగే దొంగ అన్న చందంగా నిన్న భూపాలపల్లి లో హరీష్ రావు సింగరేణి పై మాట్లాడటం దురదృష్టకరం అన్నారు.

గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో ఇక్కడికి వచ్చిన 800 మెగావాట్ల ప్లాంటును అధిక టెండర్లతో యాదాద్రి కి తరలించి నిధులు అన్ని దోచుకుని తుప్పు పట్టిన ఇనుము తో ప్లాంటు నిర్మాణం చేస్తే ఈ రోజు ఆ ప్లాంటు పనికి రాకుండా పోయింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

సింగరేణిలో డీ ఎం ఎఫ్ టీ , సీ ఎస్సార్ నిధులు సిద్దిపేట, హైదరాబాద్ లాంటి ఇతర జిల్లాలకు తరలించింది మీ ప్రభుత్వం కాదా ..అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 10 ఏండ్లు అధికారంలో ఉన్న మీ ప్రభుత్వం సింగరేణి సీ అండ్ ఎం డీ గా ఒక ×ూా అధికారిని పెట్టి కొన్ని వేల కోట్లు సింగరేణి సొమ్మును దాచుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. సింగరేణిలో కారుణ్య నియామకాలతో అవినీతికి పాల్పడింది మీరు కాదా..

నీ బిడ్డ కవిత మీ మీద , బీ ఆర్ ఎస్ పార్టీ మీద చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పు .. అని అన్నారు ఈ దేశంలో సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపింది కాంగ్రెస్ ప్రభుత్వం .కార్మికులకు 8 గంటల పనిదినాన్ని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.సింగరేణిలో కార్మికులకు అన్ని రకాల మౌలిక వసతులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.

అలాగే కొందరు నాయకులు భూపాలపల్లి లో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అభివృద్ధి జరుగుత లేదని అవాకులు చెవాకులు పేల్చుతున్నారనీ... భూపాలపల్లి అభివృద్ధి గురించి చర్చకు సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సవాల్ విసిరారు.



# గేట్ పడితే గమ్యం ఆగిందే..!

## మర్పల్లి రైల్వే గేట్‌తో ప్రజలకు నిత్య నరకం

మర్పల్లి, జూన్ 13 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే గేట్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు కారణమవుతోంది. తరచూ గేట్ పడుతుండటంతో వాహనదారులు, ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పనుల కోసం వెళ్లే వారికి సైతం రైల్వే గేట్ అడ్డంకిగా మారుతోంది.

ప్రతిరోజూ ఉదయం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రజలు గేట్ వద్ద నిలిచిపోవాల్సి వస్తోంది. రైల్వే క్రాసింగ్ వద్ద గేట్ పడిన తర్వాత 20 నుంచి 30 నిమిషాల వరకు వేచి ఉండాల్సి రావడంతో విలువైన సమయం వృథా అవుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. గేట్ పడిన సమయంలో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు వర్షంలో తడుస్తూ వేచి ఉండాల్సి వస్తోంది. చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఎన్నో ఏళ్లుగా రైల్వే గేట్ స్థానంలో అండర్‌పాస్ లేదా ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైల్వే గేట్ సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."ప్రతి రోజు గేట్ వద్దే సమయం వృథా అవుతోంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా గేట్ అడ్డుపడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమ చొరబాటుదారులపై ఉక్కుపాదం

కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర): అక్రమ వలసదారులపై కఠిన చర్యలు కొనసాగిస్తున్న జీడిమెట్ల పోలీసులు మరో కీలక విజయాన్ని నమోదు చేశారు. విశ్వసనీయ సమాచారం, నిఘా వర్గాల నుంచి అందిన పక్కా ఆధారాల మేరకు ఎస్ఓటీ కూకట్‌పల్లి జోన్ సిబ్బంది, జీడిమెట్ల పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏడుగురు బంగ్లాదేశ్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, గజులరామారం--జీడిమెట్ల పరిధిలోని హెచ్ఏఎల్ ప్రాంతంలోని ఓ అద్దె ఇంట్లో కొందరు విదేశీయులు అనుమానాస్పదంగా నివసిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం అక్కడ సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ఏడుగురు బంగ్లాదేశ్ జాతీయులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

వారిని విచారించగా, భారతదేశంలో నివసించేందుకు అవసరమైన చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్టులు, వీసాలు లేదా ఇతర ప్రయాణ అనుమతి పత్రాలు ఎవరి వద్దా లేవని తేలింది. ప్రాథమిక దర్యాప్తులో వారు అక్రమంగా భారతదేశంలోకి ప్రవేశించి, దేశంలోని వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు వెల్లడైంది. దీంతో కుత్బుల్లాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు సంబంధిత చట్టాల ప్రకారం వారిపై నిర్బంధ, కదలికల నియంత్రణ చర్యలు అమలు చేశారు. అనంతరం వారిని మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్



కేంద్రానికి తరలించారు. సంబంధిత అధికారుల ధృవీకరణ, చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం వారిని బంగ్లాదేశ్‌కు బహిష్కరించి స్వస్థలాలకు పంపించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పోలీసులు తెలిపారు. అక్రమ వలసలు, విదేశీయుల చట్టవిరుద్ధ నివాసాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న పోలీసు శాఖ, ప్రజల భద్రత కోసం ఇలాంటి తనిఖీలు, ప్రత్యేక ఆపరేషన్లు భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో జీడిమెట్ల పోలీసు బృందం, ఎస్ఓటీ సిబ్బంది అప్రమత్తత, నిఘా సామర్థ్యం, సమన్వయ కృషి కీలక పాత్ర పోషించాయని ఉన్నతాధికారులు అభినందించారు.

# బదిలీ పై వెళ్తున్న వైద్య సిబ్బందిని సన్మానించిన మెడికల్ ఆఫీసర్లు

భూపాలపల్లి జిల్లా జూన్ 13 (విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా కేంద్రం లో పీ ఎచ్ సీ లో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఎం సరోజ, నవీన ఏ ఎన్ ఎం లను బృంద హెల్త్ సూపర్ వైజర్లను డాక్టర్ రోహిణి డాక్టర్ రుచిత రెడ్డి శ్రీదేవి హెల్త్ సూపర్ వైజర్లను ఘనంగా సన్మానించారు ఇన్ని సంవత్సరాలు ప్రజలకు వైద్య సేవలు అందించినందుకు వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు.



# బాల్కొండ లో డబల్ బెడ్ రూమ్ లో బాగోతాలు

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాదు జూన్ 13: నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం ప్రభుత్వ భూ కబ్జాలకు పెట్టింది పేరు,

బాల్కొండ లో 7215 కుటుంబా లు ఉండగా, పైగా పెద్ద అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి కేవలం 100 ఇల్ల డబల్ బెడ్ రూములకు రూ 629 లక్షలకు పైగా ఖర్చు చేసారు.

**మొదటి విడత డబల్ బెడ్ రూములు ఇచ్చింది ఎవరికి ?**

బాల్కొండలో మొదటి విడత డబుల్ బెడ్ రూములు అమ్యమ్యయ్యా "డబ్బుల్ " సమర్పించుకున్న వారికే కేటా యించారని స్థానిక ప్రజలు ఆరోపణల గురించి వివిధ పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి."లక్కీ డ్రా పేరుతో పూర్వపు ఇన్చార్జి తహసిల్దార్ వినోద్ కుమార్ ప్రజల ముందు" లక్కీ డ్రా డబ్బా" చూపించి లోపాయి కారి ఒప్పందంతో మరో డబ్బాలో ఉంచుకున్న లబ్ధిదారుల పేర్ల డబ్బాను ప్రజల ముందు పెట్టి లబ్ధిదారుల ఎంపిక అని ఆ డబ్బాలో ఉన్న పేర్లను పిలవడంతో " కొందరు ప్రజలు ఇది అన్యాయం అని వేదిక వద్దకు దూసుక పోవడంతో అధికారులు సమాదానం చెప్పలేక పోయారని ఆరోపణలు

పైగా మొదటి విడుతా డబల్ బెడ్ రూము లబ్ది దారుల్లో ప్రభుత్వ ఉద్యోగులు, వ్యసాయం భూములు ఉన్న వారు, బాల్కొండ నుండి పెళ్లి అయిన ఆడ పడుచులు వేరే జిల్లాకు పెళ్ళిపోయిన వారికి,డబుల్ బెడ్ రూములు ఎలా కేటా యించార ని, డబల్ బెడ్ రూముల ఎంపిక చేస్తున్నట్లు ప్రజలకు సమాచారం లేదని, గ్రామంలోని వివిధ కులాల అధ్యక్షులు కార్య దర్శులు ఆరోపిస్తున్నారు.ఇది ఒక ఎత్తు అయితే మొదటి విడుతా డబల్ బెడ్ రూము ఎంపిక కోసం ఇంటింటికి విచారణ కోసం వచ్చిన గత జి. పి సెక్రటరీ 50 వేల నుండి 75 వేల వరకు డబ్బులు ఇచ్చుకు న్నోళ్లకు ఇల్లు కేటాయించారని ఆరోపణలు కూడా ఉన్నాయి.

**సశీదట్లో సడే మియా ?** బాల్కొండ లో రెండో విడుత డబల్ బెడ్ రూములు ఇప్పిస్తా మని కొందరు బ్రోకర్లు ఒక్కొక్కరి వద్ద నుండి 50 నుండి 75 వేలకు పైగా వసూళ్ళు చేస్తున్నారని తెలుస్తుంది.



**2వ జాబితా రద్దు చేయండి**

స్థానిక మండల అభివృద్ధి అధికారి మరియు పూర్వపు గ్రామ కార్యదర్శి రెండో విడుతా డబల్ బెడ్ రూము జాభితా క్రమ సంఖ్య 01 నుండి 626 పేర్లలో మా పేర్లు లేకుండా చేసారని తలారి ప్రణతి,పావని సుధా, శిరీష ఆవేదన వ్యక్తం చేసారు. బాల్కొండ లో 2 వ విడుతా డబల్ బెడ్ రూము ఎంపిక జాబితాలో పేర్లు ఉండా లంటే 5 వేలనుండి 10 వేలు ఇచ్చుకు న్నోళ్ల పేర్లను చేర్చారని పైగా 16072400273 మాకు రిఫరెన్స్ వచ్చిన గ్రామ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి ద్వారా డబల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు సంఖ్య 209205 / 6776623 మంజూరి ఉందని సమాచారం ఇచ్చారని మేము డబ్బులు ఇవ్వకుంటేనే మాపేర్లు రాకుండా చేసారని స్థానిక శ్రీ సోమ క్షత్రియ నకాష్ కుల సంగం కార్యదర్శి నర్సింగ్ రావు ఆరోపిస్తు మా వద్ద విచారణ కోసం వచ్చిన గత జి. పి సెక్రటరీ అడియో రికార్డులు ఉన్నాయని వివరించారు.

**ముఖ్య మంత్రి ఆదేశాలు బే ఖాతర్ ?**

డబల్ బెడ్ రూముల కోసం మొదటి విడుతా ప్రజా పాలనలో తేదీ 02-01-2024 దర ఖాస్తూ సంఖ్య. బి. ఎల్. కే /సి -18/0063, / బి. ఎల్. కే /సి - 21/010 ఢ బి. ఎల్. కే /సి -18 /0064, ఇందిరమ్మా ఇల్లు (డబల్ బెడ్ రూము )కోసం మల్లి తేదీ 23-01-2025 గ్రామ సభలో 2వ సారి దరఖాస్తూ చేయగా గ్రామ సభలో రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లో క్రమ సంఖ్య (05)ఢ (06) నవెూదు చేయాగ ఆ రిజిస్టర్ కనవడటం లేదని అధికారులు అంటున్నారని వారూ ఆవేదన వ్యక్తం చేసారు. తాము ఉమ్మడి



కుటుంబాలో వేరే కాపురం ఉంటుంన్నామని మాకు వ్యవసాయ భూములు స్తిరా స్థులు, వారసత్వంపు ఆస్తులు కూడా లేవని వారూ వివరించారు.మాకు డబల్ బెడ్ రూము కేటాయించా లని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి భవనంలో తేదీ 09-01-2024,ఢ 06-02-2024,మరియు 09-01-2024,రోజున దర ఖాస్తూ చేయగా 01112024 111239,జి. యన్ ఐ. యన్. జడ్, బి.1203 ఢ 16072400273 మాకు రిఫరెన్స్ వచ్చిన గ్రామ కార్యదర్శి జి. రజనీకాంత్ రెడ్డి ద్వారా డబల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తు సంఖ్య 209205 / 6776623 మంజూరి ఉందని సమాచారం ఇచ్చారని ప్రస్తుతం డబల్ బెదురూమ్ ఎంపిక 2 వ 1 నుండి 626 వరకు పేర్ల ఉన్న జాభితాలో మండల అధికారులు మా పేర్లు లేకుండా చేసారని తలారి ప్రణతి,పావని సుధా, శిరీష ఆవేదన వ్యక్తం చేసారు.

**ఇలా చేస్తే ఏ సమస్య రాదు**

బాల్కొండ లో రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక బాల్కొండలోని అన్ని కులాల పెద్ద మనుష లతో లబ్ధిదారుల ఎంపిక చేయిస్తే ఎలాంటి సమస్యలు రావని నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నర్సింగ్ రావు జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నారు.



## సామ్య తండాలో ఘనంగా బోనాల సంబరాలు

### - అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు...

కారేపల్లి,జూన్ 13 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని సామ్య తండా గ్రామంలో నాబీశీల బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు,భక్తి గీతాల నడుమ మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అలాగే గ్రామ పెద్దలు,భక్తులు ముత్యాలమ్మ తల్లి,పోతురాజులకు మేకపోతులను బలిచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అమ్మవారి కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ హిరాలాల్, ఉపసర్పంచ్ గుగులోత్ భీక్కులాల్,వార్డు మెంబర్లు,గ్రామ పెద్దలు గూగులోత్ భీముడు నాయక్,బానోతు రాందాస్,రామచందర్, లావుడియా ఈర్యా నాయక్,రాజేష్,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## డి సి సి బి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అల్పాహార విందు ఏర్పాటు చేసిన గుర్రంపాటి సోదరులు త్వరలోనే నియోజకవర్గ ఇన్చార్జిని అధిష్టానం ప్రకటిస్తుందని తెలిపిన పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర

బద్వేలు, జూన్ 12 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని వల్లెర వారి పల్లె గ్రామానికి చెందిన గుర్రంపాటి సోదరులు అయిన తిరుపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి కలిసి తన అనుచరులతో శనివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల వారి వ్యాపార సముదాయం దగ్గర డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ పరిశీలకుడు తుగ్గలి నాగేంద్ర ను అల్పాహార విందుకు ఆహ్వానించారు వేరే ఆహ్వానం మేరకు విచ్చేసిన వీరికి ఘనంగా బాణాసంచా పేలుస్తూ పూలమాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం అక్కడికి వచ్చిన తన అనుచరులను సూర్యనారాయణ రెడ్డి, తుగ్గలి నాగేంద్ర కు పరిచయం చేసారు అనంతరం పరిసలకులు తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా టిడిపి పార్టీకి ప్రాణాన్ని సైతం అడ్డపెట్టి పార్టీయే ముఖ్యమని కర్నూలు జిల్లాలో పనిచేసామని ఆ యొక్క నమ్మకం, పార్టీ పట్ల విధేయత ఉన్నందువలన పార్టీ అధిష్టానం నన్ను బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులుగా నియమించిందని ఆయన అన్నారు కావున బద్వేల్ నియోజకవర్గం లో మీ యొక్క అందరి సహాయ సహకారాలతో టిడిపి పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు అదేవిధంగా త్వరలో బద్వేలు నియోజకవర్గ ఇన్చార్జీని పార్టీ అధిష్టానం నియమిస్తుందని ఆయన తెలిపారు అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నా యొక్క శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ అభివృద్ధికి పాటుపడుతూ నాయకులు కార్యకర్తల సూచనలు సలహాల మేరకు పనిచేసి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డా,, రాజశేఖర్, గోపవరం మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మడకలవారిపల్లె నరసింహారెడ్డి, బి కోడూరు మండలం నాయకులు, రమణారెడ్డి, గోడి రమణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, బాదిరెడ్డి వీరారెడ్డి, జహింగీర్ భాష, మాచుపల్లి కృష్ణారెడ్డి, రమణారెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తీవ్ర ఆగ్రహం
- విప్ పదవికి తగిన బాధ్యతలు నిర్వర్తించకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని ఆరోపణ
- రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజా మద్దతు స్పష్టమైందని వ్యాఖ్య
- ప్రజాక్షేత్రంలో కేసీఆర్ నాయకత్వానికే ఆదరణ ఉందని స్పష్టం



కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర) :తెలంగాణ రాష్ట్ర సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కలవకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్)పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

ప్రభుత్వ విప్‌గా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయం సాధిస్తూ శాసనసభ వ్యవహారాలను సజావుగా నడిపించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ బాధ్యతలను విస్మరించి బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో విప్ పదవికే కళంకం తెస్తున్నారని పేర్కొన్నారు.

రాష్ట్రంలో రైతులు విత్తనాలు, ఎరువుల కొరతతో పాటు పండించిన పంటలకు సరైన ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివేకానంద్ అన్నారు. రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతుండగా ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయాలకే పరిమితమైందని విమర్శించారు.

ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన సమయంలో రాజకీయ పర్యటనలకు ప్రాధాన్యం ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన బలాన్ని చాటుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఆయన అన్నారు. అధికార దుర్వినియోగం, ధనబలం, అధికార బలం ఉన్నప్పటికీ ప్రజలు కాంగ్రెస్ వైపు లేరని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ఇప్పటికీ కేసీఆర్ నాయకత్వానికే ఆదరణ ఉందని వివేకానంద్ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోషించిన పాత్రను ఎవరూ విస్మరించలేరని, ఆయనపై విమర్శలు చేసే ముందు కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వంటి నాయకులపై మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ నేతలు తమ స్థాయిని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై స్పందించి ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుకోవడంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వ విప్‌కు సూచించారు. అంతేకాకుండా, రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు లభిస్తుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ మరింత బలంగా నిలుస్తుందని వివేకానంద్ ధీమా వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా వైద్యుడు డాక్టర్ శ్రీనివాసరెడ్డి

విజన్ ఆంధ్ర జూన్ 13 వీపనగండ్ల. మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఎర్ర గొల్ల నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందడం జరిగింది శనివారం రోజు గ్రామంలో మృతుడి అంత్యక్రియల కార్యక్రమంలో ప్రజా వైద్యుడు ప్రజా వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.



## ఆర్జీకే కాలనీలో సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద్ ఆకస్మిక పర్యటన

- -త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
- -చిరు వ్యాపారుల ఉపాధికి భంగం కలగకుండా చర్యలు
- -కాలనీ సంక్షేమ సంఘం భవనం, రోడ్ల నిర్మాణ అంశాలపై సమీక్ష
- -ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని స్పష్టం



జగద్గిరిగుట్ట, జూన్ 13 (విజన్ ఆంధ్ర ):జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం విస్తృతంగా పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ప్రధానంగా త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా సంక్షేమ సంఘం భవన నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి వంటి సమస్యలను కూడా వివరించారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ కార్పొరేటర్ జగన్‌తో కలిసి కాలనీలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, కాలనీ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. చిరు వ్యాపారుల సమస్యపై స్పందిస్తూ, ఉపాధి కోసం చిన్నచిన్న దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, చిరు వ్యాపారుల సమస్యను కూడా సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రూ.80 వేలతో ఉచిత చేతి పంపు ఏర్పాటు

ఏన్కూరు, జూన్ 13(విజన్ ఆంధ్ర): మండల పరిధిలో పైనంపల్లి గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో రూ. 80 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన మంచినీటి చేతి పంపును శనివారం సీడీఏ కార్యదర్శి, అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ(ఏఐసీసీ)రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా రూ. 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత మంచినీటి పంపును ఏర్పాటు చేయటం ద్వారా గ్రామస్తులు సీడీఏ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, దైవ సేవకులు ఏఐసీసీ మండల అధ్యక్షులు బి పౌలు, ఆంధ్రేయ, యోహాను, ప్రకాష్, భాష, మహిళలు పాల్గొన్నారు.

# జడ్చర్ల గ్రామీణ ప్రాంతాల్లో నేడు 2 గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేత

జడ్చర్ల, జూన్ 13,(విజన్ ఆంధ్ర): కావేరమ్మ పేట ఉప కేంద్రం పరిధిలోని 33 కేవీ కావేరమ్మ పేట ఫీడర్ పై నిర్వహణ పనుల కారణంగా నేడు అంటే 14/06/2026 ఆదివారం ఉదయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కొత్త లైన్ పనులు నిర్వహించుట, చెట్ల కొమ్మలు తొలగించడం, ఇతర నిర్వహణ పనుల కోసం లైను క్లియర్ తీసుకోనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో మచారం, కావేరమ్మ పేట, బస్టాండు, హౌసింగ్ బోర్డు, పోలీసు స్టేషన్ పరిధి, 11 కేవీ స్థాయి పారిశ్రామిక కంపెనీలు, జడ్చర్ల గ్రామీణ మండలం పరిధిలోని ఉప కేంద్రాలకు సంబంధించిన గృహ వినియోగదారులకు కరెంట్ నిలిపివేత ఉంటుంది. పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరిస్తామని, ఈ అంతరాయానికి వినియోగదారులు మన్నించి, విద్యుత్ అధికారులకు, సంస్థకు సహకరించాలని జడ్చర్ల ఏఈ విద్యుత్ అధికారి వెంకటయ్య కోరారు.

# వర్షపు నీటిని ఒడిసిపట్టడమే భూగర్భ జలాలకు భరోసా

**వర్షపు నీటిని ఒడిసిపట్టడమే భూగర్భ జలాలకు భరోసా**

**మొతినగర్‌లో ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమం**

**ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని పిలుపు**

**వాన నీటిని భూమిలోకి మళ్లిస్తే బోర్లలో నీటి లభ్యత పెరుగుతుంది**

**వరదల నివారణకు, నీటి సంరక్షణకు సమర్థ మార్గం**

**పోస్టర్ ఆవిష్కరించిన సేవ్ సంస్థ అధినేత విజయరామ్**



కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర): రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జల మట్టాలను కాపాడుకోవాలంటే వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం అత్యవసరమని నీటి సంరక్షణ నిపుణులు సూచించారు. ఈ నేపథ్యంలో మొతినగర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో "ఇంకుడు గుంతలు తవ్వండి -- వర్షపు నీటిని ఒడిసిపట్టండి" అనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను సేవ్ సంస్థ అధినేత విజయరామ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వర్షపు నీటి సంరక్షణ వల్ల భవిష్యత్ తరాలకు తాగునీటి భద్రత కల్పించవచ్చని వక్తలు పేర్కొన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో, కాలనీల్లో వర్షపు నీరు పారిపోయే ప్రాంతాల్లో సుమారు మూడు అడుగుల వెడల్పు, నాలుగు నుంచి ఆరు అడుగుల లోతుతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. గుంతలను కంకర, ఇసుక, ఇటుక ముక్కలతో నింపడం ద్వారా వర్షపు నీరు వేగంగా భూమిలోకి ఇంకి భూగర్భ జలాలను పునరుద్ధరిస్తుందని వివరించారు. వానాకాలం ప్రారంభానికి ముందే ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేస్తే బోర్లు, బావుల్లో నీటి లభ్యత పెరగడంతో పాటు వర్షాల సమయంలో నీటి నిల్వలు, స్థానిక వరదల సమస్య కూడా తగ్గుతుందని తెలిపారు. నీటి సంరక్షణను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా భావించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త, పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ, నీటి వనరుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి కుటుంబం కనీసం ఒక ఇంకుడు గుంతను నిర్మించి వర్షపు నీటిని భూమిలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో నీటి సంరక్షణపై చైతన్యం పెంపొందించి, భూగర్భ జలాల పరిరక్షణకు సామూహిక కృషి అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# మర్పల్లిలో పత్తి విత్తనాలు నాణ్యమైనవేనా..?

**- నిబంధనలు పాటించని విత్తన, ఎరువుల దుకాణాలపై చర్యలు కరువు**

**- రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు**

**- తనిఖీలు మరిచిన వ్యవసాయ శాఖ అధికారులు**

మర్పల్లి, జూన్ 13: వానాకాలం ప్రారంభం కావడంతో మర్పల్లి మండల రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. పత్తి, కంది తదితర పంటల సాగు కోసం రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు దుకాణాల బాట పడుతున్నారు. అయితే మండలంలో విక్రయిస్తున్న పత్తి విత్తనాల నాణ్యతపై రైతుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది వేల రూపాయలు ఖర్చు చేసి విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతులు నకిలీ, నాసిరకం విత్తనాల బారిన పడి నష్టపోతున్నారు. మొలక శాతం తగ్గడం, దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొంటోంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలను కేవలం నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా అనేక విత్తన, ఎరువుల దుకాణాల లో విత్తనాల నాణ్యత, గడువు, బిల్లుల జారీ, ధరల నియంత్రణ వంటి అంశాల్లో తనిఖీలు జరగాల్సి ఉన్నప్పటికీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని అంటున్నారు. మరోవైపు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై మండలంలోని విత్తన, ఎరువుల దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

**వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించాలి**

**త్రాగునీటి సరఫరా వేళల్లో మార్పులు చేయాలని అధికారులకు ఆదేశం**

**డ్రైనేజీ సమస్యతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానిక వాసుల ఆవేదన**

**రాజీవ్ గృహకల్ప సముదాయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటన**



కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో నెలకొన్న త్రాగునీరు, డ్రైనేజీ, వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అధికారులను ఆదేశించారు. శనివారం 126వ డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో ఎమ్మెల్యే వివేకానంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం వార్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే వరద నీరు ఇళ్లలోకి చేరుతోందని, అర్ధరాత్రి సమయంలో తక్కువ ఒత్తిడితో త్రాగునీరు సరఫరా చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాసులు వివరించారు. అలాగే జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న వ్యాపార డబ్బాలను తొలగించాలని అధికారులు ఒత్తిడి తీసుకురావడం వల్ల ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప సముదాయంలో అధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. కూలి పనులు, ప్రైవేట్ ఉద్యోగాల కోసం నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలకు అర్ధరాత్రి వేళల్లో త్రాగునీరు సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరా సమయాలను పునర్వ్యవస్థీకరించి సాయంత్రం వేళల్లో నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వీధి వ్యాపారులు జీవనోపాధి కోల్పోకుండా వారికి ప్రత్యామ్నాయ స్థలాలు, అనువైన మార్గాలు కల్పించి సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వివిధ శాఖల అధికారులు, రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, గృహకల్ప వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ బడి వద్దు -- ప్రభుత్వ బడి ముద్దు




## కొత్తకోట సిఐ కు సన్మానం

కొత్తకోట జూన్ 13 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: దేవరకద్ర తెలంగాణ రక్షణ సేన పార్టీ(తీం) ఇన్చార్జి దామోదర్ గౌడ్ శనివారం పోలీస్ స్టేషన్లో కొత్తకోట సిఐ రాంబాబు ఎస్సై శివానందం గౌడ్ ట్రైనింగ్ ఎస్సై భాస్కర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి సన్మానించారు. శాంతి భద్రతలకు కట్టుబడి ఉంటూ పోలీసులకు సహకరించేందుకు కృషి చేస్తామని దామోదర్ గౌడ్ తెలిపారు. సన్మానించిన వారిలో జిల్లా సీనియర్ నాయకులు దాసరి విజయ్, ఎల్ల స్వామి, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

### - ఏడీఈ నీలి గోవిందు

అయిజ జూన్ 13(విజన్ ఆంధ్ర): అయిజ 132/33 కేవీ సబ్స్టేషన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడీఈ నీలి గోవిందు తెలిపారు. లైన్ల మెయింటెనెన్స్, చెట్ల కొమ్మల తొలగింపు పనుల కారణంగా మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట, నాగర్ దొడ్డి, మద్దెలబండ సబ్స్టేషన్ల కింద ఉన్న గ్రామాలకు ఈ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నాణ్యమైన విద్యే మా లక్ష్యం - శివశంకర్

అనంతపురం జూన్ 13 ( విజన్ ఆంధ్ర ): విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడమే తమ ముఖ్య ఉద్దేశమని కదిరి బ్లూమూన్ విద్య సంస్థల చైర్మన్ శివశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవంతో కూడిన అధ్యాపకులచేత క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని తద్వారా విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని చైర్మన్ అన్నారు. రానున్న పరీక్షల్లో ఇంకా మెరుగైన ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి టాపర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని శివశంకర్ స్పష్టం చేసారు.

## పయ్యావుల ఆదేశాలతో ఉచిత విద్య

అనంతపురం జూన్ 13 ( విజన్ ఆంధ్ర ): అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని ఏపియూ డబ్ల్యూజే విజ్ఞప్తి మేరకు కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు చేసారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నో సంవత్సరాల కాలం నుంచి జర్నలిస్టులగా పనిచేస్తూ అతి తక్కువ జీతాలతో విధులు నిర్వర్తిస్తున్నారని కావున విలేకరులను దృష్టిలో ఉంచుకొని ఉచిత విద్యను అందించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ కు విన్నవించగా తక్షణమే సంబందించిన విద్య శాఖకు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలకు ఉచిత విద్యకు సంబంధించి ఉత్తర్వులు జారిచేసారని అందుకు మంత్రి కి కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు నాయకులు తెలియజేసారు.

## విద్యా సంవత్సరం ప్రారంభం వేళ కార్పొరేట్ దోపిడీని అరికట్టాలి!

ముధోల్:జూన్ 13:విజన్ ఆంధ్ర : రాబోయే జూన్ 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో, ముధోల్ నియోజకవర్గ వ్యాప్తంగా "ప్రైవేట్ బడి వద్దు – – ప్రభుత్వ బడి ముద్దు" నినాదంతో ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ (ఏఐపీఎస్‌యూ) ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కార్యదర్శి గడ్ పాలే పరమేష్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెలవులు ముగిసి బడులు తెరుచుకుంటున్న తరుణంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు, బుక్స్, యూనిఫారాల పేరుతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుకుంటున్నాయని మండిపడ్డారు. ఎలాంటి ముందస్తు అనుమతులు లేని స్కూళ్లు కూడా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యా చట్టాలను తుంగలో తొక్కుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు కేటాయించాల్సిన 25 శాతం ఉచిత సీట్ల ఊసే ఎక్కడా కనిపించడం లేదని ఆయన విమర్శించారు.

ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరిచి, పేదలకు నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పరమేష్ డిమాండ్ చేశారు.

ఏఐపీఎస్‌యూ ముధోల్ నియోజకవర్గ కమిటీ ప్రధాన డిమాండ్లను ప్రకటించారు. వీటిలో భాగంగా

ఫీజుల నియంత్రణ,ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని,

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్



మీడియం బోధనతో పాటు మౌలిక సదుపాయాలు (లైబ్రరీ, ల్యాబ్స్, తాగునీరు, నాణ్యమైన భోజనం) యుద్ధప్రాతిపదికన కల్పించాలని పేర్కొన్నారు.

అక్రమ బ్రాంచీల మూసివేత,ఒకే పాఠశాల అనుమతితో నియోజకవర్గ వ్యాప్తంగా ఇష్టారాజ్యంగా నడుపుతున్న అక్రమ ప్రైవేట్ బ్రాంచీలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

25% ఉచిత సీట్లు,ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ప్రకారం 25% సీట్లు ఉచితంగా దక్కేలా పర్యవేక్షించాలని కోరారు.

నూతన విద్యా సంవత్సరం మొదటి రోజు (జూన్ 15) నుంచే ముధోల్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అలాగే ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురైనా విద్యార్థులు, తల్లిదండ్రులు నేరుగాఏఐపీఎస్‌యూ నాయకులను సంప్రదించవచ్చునని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందని పరమేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐపిఎస్ యూ ముధోల్ నియోజకవర్గ నాయకులు నితిన్, అఖిలేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) రాష్ట్ర యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల కిషన్

ఇబ్రహీంపట్నం, జూన్ 13 (విజన్ ఆంధ్ర ): ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ సమసమాజ నిర్మాణం కోసం, శ్రామిక ప్రజల విముక్తి కోసం, కష్టజీవుల హక్కుల కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ, తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు 2026 జూన్ 16, 17వ తేదీల్లో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో జరుగుతున్న సందర్భంగా శనివారం సీపీఐ(ఎం) పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాగన్నగూడలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్, డీవైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా కార్యదర్శి పి.జగన్ మాట్లాడుతూ... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి, వారి ఆశలను ఆకాంక్షలను నీరుగార్చారని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మరోవైపున కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు పన్నులను 33 శాతం శాతం నుండి 25 శాతానికి తగ్గించి దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందని మండిపడ్డారు. నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా కోటి ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఎవరికి ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం



చేశాయని అన్నారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో రాజకీయాలు చేస్తున్న బీజేపీ మతాల మధ్య కులాల మధ్య చిచ్చు రాజేస్తూ మనుషుల మధ్య తగాదాలు రేపుతున్నదని, తన రాజకీయ లబ్ది కోసం అల్లర్లు సృష్టిస్తున్నదని అన్నారు. నిరంకుశ పాలన అంతం కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువత నడుంబిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జరగబోయే సీపీఎం యువజన సమ్మేళనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఈ సమావేశాల్లో యువత పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, వెంకటకృష్ణ, పి.శ్రీనివాసులు, నాయకులు కృష్ణ, మాధవరెడ్డి, సత్యం, సాయి శివ, జంగయ్య, కె.అఖిల్, శంకర్, గౌతం, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ గోపాలో చేరి సేవా కార్యక్రమాలు చేయాలి

### – మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) స్థాపనకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా ప్రచురించిన "గోపా స్వర్ణధార" ప్రత్యేక సంచికను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ సమాజంలో ఐక్యత, చైతన్యం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో గోపా సంస్థ ఏర్పాటై ఐదు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధి కోసం గోపా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని విడుదల చేసిన "గోపా స్వర్ణధార" సంచిక సంస్థ చరిత్ర, సేవా కార్యక్రమాలు మరియు సమాజాభివృద్ధికి చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రొఫెషనల్స్, వ్యాపారవేత్తలు మరియు మేధావులు గోపాలో సభ్యులుగా చేరి సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంకా గోపాలో భాగస్వాములు కాని వారు కూడా సభ్యత్వం తీసుకొని సంస్థ మరింత పటిష్టంగా ఎదగడానికి సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్, గోపా ప్రధాన కార్యదర్శి జి.వి. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్, ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, డాక్టర్ గోపగాని ఆనంద్ గౌడ్, కారింగు భిక్షమయ్య గౌడ్, చీకూరి సత్యం గౌడ్, డాక్టర్ ఆర్. విద్యానంద గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శులు, మరిపల్లి కళ్యాణ్ చక్రవర్తి గౌడ్ మరియు గూడెపురి సాయి వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు చేసిన మల్కాజ్‌గిరి ఎస్ఓటీ టీమ్

**- రూ. 30,00,000/- విలువైన 12,800 నకిలీ పత్తి విత్తనాల పౌచ్‌లు, 2,000 కిలోల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం,**

**- మల్కాజ్‌గిరి సి పి.సుమతి,**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రైతులకు నకిలీ సర్టిఫికేషన్ లేని పత్తి విత్తనాలను విక్రయించి సొమ్ముచేసుకోవాలని చూస్తున్న ఒక నకిలీ విత్తనాల ముఠాను మల్కాజ్‌గిరి ఎస్ఓటీ టీమ్-××, తిరుమలగిరి పోలీసులు సంయుక్తంగా పట్టుకున్నారు. నిందితుల నుండి మొత్తం రూ. 30,00,000/- విలువైన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కేసు వివరాలు: గుజరాత్‌కు చెందిన "నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్" తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ మేనేజర్ సోలంకె యశ్వంత్ రావు త్రిమల్గెరి పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదును దాఖలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన "న్యూ రైతు సంపద సీడ్స్ కంపెనీ" మేనేజింగ్ డైరెక్టర్ యెరువ బాలశౌరి రెడ్డి అలియాస్ శివారెడ్డి, తమ నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ కంపెనీ బ్రాండ్‌ను పోలిన నకిలీ పత్తి విత్తనాల పౌచ్‌లను అక్రమంగా ముద్రించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు, సర్టిఫికేషన్లు లేని అనుమానాస్పద నకిలీ పత్తి విత్తనాలను ఈ నకిలీ పౌచ్‌లలో ప్యాక్ చేసి, మార్కెట్లో విక్రయించేందుకు నిందితుడు ప్రయత్నిస్తున్నట్లు ఫిర్యాదులో వివరించారు.

నిందితుల అరెస్ట్ రికవరీ:
ఈ ఫిర్యాదుపై నమ్మదగిన సమాచారం అందుకున్న మల్కాజ్‌గిరి ఎస్ఓటీ టీమ్-×× మరియు త్రిమల్గెరి పోలీసులు సంయుక్తంగా త్రిమల్గెరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్‌పల్లి వెజిటబుల్ మార్కెట్ యార్డ్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో డి జి, 07 9378 రిజిస్ట్రేషన్ నంబర్ గల మారుతి ఈకో వాహనాన్ని అడ్డుకుని పోలీసులు తనిఖీ చేశారు. వాహనంలో అక్రమంగా 12,800 నకిలీ పత్తి విత్తనాల పౌచ్‌లను తరలిస్తున్న ముగ్గురు నిందితులు యెరువ బాలశౌరి రెడ్డి అలియాస్ శివారెడ్డి, కపర్తి బెంజిమెన్ మరియు దొంగ శ్రీనులను పోలీసులు అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు.

పోలీసుల విచారణలో వెల్లడైన నిజాలు:
పోలీసుల విచారణలో "న్యూ రైతు సంపద సీడ్స్ కంపెనీ" మేనేజింగ్ డైరెక్టర్ అయిన యెరువ బాలశౌరి రెడ్డి అలియాస్ శివారెడ్డి తన వ్యాపారంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లు తేలింది. ఈ ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కి, అక్రమంగా లాభాలు గడించడానికి అతను తన ఉద్యోగి కపర్తి బెంజిమెన్ మరియు గ్రాఫిక్ డిజైనర్ దొంగ శ్రీనులతో కలిసి ఒక కుట్ర పన్నాడు. ప్రముఖ "నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ బ్రాండ్‌ను పోలిన నకిలీ పౌచ్‌లను తయారు చేసి, అందులో నకిలీ విత్తనాలను ప్యాక్ చేసి అసలైనవిగా మార్కెట్లోకి వదలాలని ప్లాన్ చేశారు.

పౌచ్‌ల ముద్రణ: ఈ నకిలీ పౌచ్‌ల డిజైన్‌ను గ్రాఫిక్ డిజైనర్ దొంగ శ్రీను రూపొందించగా, మేడ్చల్ జిల్లా ఐడీఏ బహదూర్‌పల్లిలోని "ట్రూప్యాక్ ఫ్లెక్సిబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్"లో వీటిని ముద్రించారు.

నకిలీ విత్తనాల నిల్వ: రైతుల నుండి సేకరించిన దాదాపు 2,000 కిలోల అనుమానాస్పద నకిలీ విత్తనాలను నిందితుడు బండ్లగూడలోని తన ఆఫీసులో నిల్వ ఉంచాడు. నిందితుడి ఒప్పుకోలు ఆధారంగా పోలీసులు బండ్లగూడలోని కార్యాలయంపై దాడి చేసి, అక్కడ దాచి ఉంచిన 2,000 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:
1. యెరువ బాలశౌరి రెడ్డి శివారెడ్డి (ఏ1): (వయస్సు 32 సంవత్సరాలు), మేనేజింగ్ డైరెక్టర్, రైతు సంపద సీడ్స్ ఆర్ఎస్ఎస్, నివాసం బండ్లగూడ జాగీర్, గండిపేట మండలం, హైదరాబాద్.
2. కపర్తి బెంజిమెన్ (ఏ2) (వయస్సు: 28 సంవత్సరాలు), వృత్తి: సేల్స్ ఆఫీసర్, నివాసం: జ్యోతి నగర్ గ్రామం, మాక్లూర్ మండలం, నిజామాబాద్ జిల్లా.
3. దొంగ శ్రీను (ఏ3): (వయస్సు: 48 సంవత్సరాలు), వృత్తి: మల్టీ కలర్ ప్రెస్ డిజైనర్, నివాసం ఫ్లాట్ నెం. 203, సాయి హైట్స్, హెచ్ఏఎల్ కాలనీ, జీడిమెట్ల, హైదరాబాద్.

ప్రధాన నిందితుడి (ఏ1) నేర చరిత్ర:
ప్రధాన నిందితుడైన యెరువ బాలశౌరి రెడ్డి, శివారెడ్డికి గతంలోనూ ఇటువంటి నకిలీ విత్తనాల కేసులతో సంబంధం ఉంది.
1. షాద్‌నగర్ పిఎస్ (క్రైమ్ నెం. 379/2020)సెక్షన్ 420 ఐపిసి, విత్తనాల చట్టం సెక్షన్స్ 7, 3(1) 8, జిఇఓ నిబంధనల కింద కేసు నమోదైంది (ప్రస్తుతం కోర్టు విచారణలో ఉంది.
2. రాజేంద్రనగర్ పిఎస్ (క్రైమ్ నెం. 981/2020) సెక్షన్ 420 ఐపిసి, విత్తనాల నియంత్రణ ఉత్తర్వుల కింద కేసు నమోదైంది (ప్రస్తుతం కోర్టు విచారణలో ఉంది.
3. భూత్పూర్ పిఎస్, మహబూబ్‌నగర్ (క్రైమ్ నెం. 107/2026): సెక్షన్ 318 బీఎన్ఎస్, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ సెక్షన్ 7, విత్తనాల చట్టం సెక్షన్ 19 కింద కేసు నమోదైంది (ప్రస్తుతం దర్యాప్తులో ఉంది.

స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు:
12,800 నర్మదా సాగర్ అగ్రి సీడ్స్ కంపెనీని పోలిన నకిలీ పత్తి విత్తనాల పౌచ్‌లు.
సుమారు 2,000 కిలోల అనుమానాస్పద నకిలీ పత్తి విత్తనాలు.
ఒక మారుతి ఈకో వాహనం (రిజిస్ట్రేషన్ నెం. టి జి, 07 9378).
మూడు మొబైల్ ఫోన్లు.
స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తి విలువ సుమారు రూ. 30,00,000/

– పోలీసుల హెచ్చరిక:
మార్కెట్లో నకిలీ ధృవీకరించబడని విత్తనాల చలామణి అనేది యావత్ రైతాంగానికి ముప్పుగా పరిణమించింది. రైతులు మంచి దిగుబడి వస్తుందనే ఆశతో కష్టపడి సంపాదించిన డబ్బును నాణ్యమైన విత్తనాల కోసం పెట్టుబడిగా పెడతారు. ఇటువంటి నకిలీ, తక్కువ నాణ్యత గల విత్తనాల వల్ల విత్తన మొలక శాతం దెబ్బతినడమే కాకుండా, తక్కువ ఉత్పాదకత, పంట వైఫల్యం మరియు రైతులకు భారీ ఆర్థిక నష్టాలు వాటిల్లుతాయి. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు రైతుల జీవనోపాధిని దెబ్బతీయడమే కాకుండా వ్యవసాయ విత్తన పంపిణీ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కూడా సడలిస్తాయి. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఓటీ మరియు త్రిమల్గెరి పోలీస్ అధికారులను, సిబ్బందిని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ప్రత్యేకంగా అభినందించారు.

పర్యవేక్షణ:
ఈ ఆపరేషన్ మల్కాజ్‌గిరి సిపి బి. సుమతి, మార్గదర్శకత్వంలో, మల్కాజ్‌గిరి జోన్ డిసిపి చ. శ్రీధర్, ఐపీఎస్, రోడ్ సేఫ్టీ డిసిపి ఎస్ఓటీ ఇన్‌చార్జ్ కె. మనోహర్, ఎస్ఓటీ అడిషనల్ డిసిపి శ్రీ నంద్యాల నరసింహారెడ్డి, ఎస్ఓటీ టీమ్-×× ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్, మరియు త్రిమల్గెరి ఎస్‌హెచ్ఓ జి. నాగరాజుల పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

# ఒకే చెట్టుకు ఉరి వేసుకున్న వివాహిత, యువకుడు

**- కొల్లాపూర్ మండలం ఏల్లూరు గ్రామంలో విషాదం**



కొల్లాపూర్ జూన్ 13 : (విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు గ్రామానికి చెందిన వివాహిత రేణుక (21) యువకుడు శివ (25) ఇద్దరూ గ్రామ శివారులో ఒక బావి సమీపంలో ఉన్న మామిడి చెట్టుకు ఒకే చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. రేణుక కు మరొక వ్యక్తితో వివాహమై ఏడది పాప ఉంది. ఇటీవల పుట్టింటికి వచ్చిన ఆమె , యువకుడితో కలిసి సూసైడ్ చేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్, ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ ఆసుపత్రికి తరలించారు. మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సూసైడ్ మృతిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై బండారి సురేష్ తెలిపారు.

# కొత్త సినిమా విజయవంతం కావాలి

**డైరెక్టర్లకు ఘన స్వాగతం పలికిన అయిజ పట్టణవాసులు**



అయిజ జూన్ 13( విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో శనివారం రోజు తమ్ముడు సినిమా డైరెక్టర్లు అరుణ్ ప్రసాద్, అనిల్ రావిపూడిల కు పట్టణవాసులు ఘనంగా స్వాగతం పలికారు. శుక్రవారం హైదరాబాదు నుండి మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళుతుండగా అయిజ పట్టణానికి చెందిన కొంతమంది అభిమానులు ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని రాఘవరెడ్డి, అతని కుటుంబ సభ్యులు సినీ డైరెక్టర్ అరుణ్ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికి ఆయనను శాలువాతో సత్కరించారు. ప్రస్తుతం కొత్త మూవీకి హీరోలు వెంకటేష్ , కళ్యాణ రాములతో, కలిసి చేస్తున్న సినిమా సక్సెస్ కావాలని మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించడానికి వెళ్తున్నామని డైరెక్టర్లు అరుణ్ ప్రసాద్, అనిల్ రావిపూడిలు తెలిపారు. అయిజ పట్టణానికి చెందిన కొంతమంది అభిమానులు ఇద్దరు డైరెక్టర్లకు సన్మానం అనంతరం కొత్త సినిమా విజయవంతం కావాలని వారిని అభినందించారు. అనంతరం అయిజ నుండి మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామి దేవాలయం కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అభిమానులు, తదితరులు ఉన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.20 వేల విరాళం

**అందజేసిన తాడిచర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య**

మల్హర్, జూన్ 13 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని వల్లెంకుంట గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవానికి తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య శనివారం రూ.20,016 ఆర్థిక సహాయాన్ని విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన నగదును స్వయంగా అప్పగించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇప్ప మొండయ్య మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. దేవాలయ ఉత్సవాలు గ్రామాల్లో ప్రజలందరినీ ఒకతాటిపైకి తెచ్చి ఐక్యతను పెంచుతాయని కొనియాడారు. ఆంజనేయ స్వామివారి కృపతో తాడిచెర్ల సహకార సంఘం పరిధిలోని రైతులు, వల్లెంకుంట గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్ ఇప్ప మొండయ్య చేసిన ఈ ఆర్థిక సహాయానికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లో మృతి చెందిన ఆటో రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



కొత్తకోట జూన్ 13 (విజన్ ఆంధ్ర) : దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన ఆటో రామస్వామి గారు నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేడు అమడబాకుల గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది, అలాగే కుటుంబ సభ్యులతో మాట్లాడి ఏ కష్టం వచ్చిన నేను అండగా ఉంటానని హామీ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడు మాజీ సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి అమడ బాకుల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపి నేత చిట్యాల కురుమన్నకు ఘనంగా నివాళులర్పించిన గ్రామ ప్రజలు

**- ప్రజా సేవకు నిదర్శనం కిష్టగిరి టీడీపీ నేత చిట్యాల కురుమన్న**

**కిష్టగిరి గ్రామ సామజిక వర్గాల ప్రజల అభివృద్దే ఆయన ఆశయం**

**కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చిన నాయకుడు**

**- నమ్మినవారికి అండగా నిలిచే నాయకుడు చిట్యాల కురుమన్న**

**-చివరి దశలో కాంగ్రెస్ లో చేరిక...**

**అయన ప్రాణం తెలుగుదేశం పార్టీ**

వనపర్తి జూన్ 13 (విజన్ ఆంధ్ర బ్యూరో): వనపర్తి జిల్లా వనపర్తి మండలం క్రిష్టగిరి గ్రామానికి చెందిన టిడిపి నేత చిట్యాల కురుమన్న గుండెపోటుతో మృతి చెందారు. కిష్టగిరి గ్రామ ప్రజలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

గ్రామంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా నేను ఉన్నా అనే ఒక భరోసా కల్పించే నేతను కోల్పోవడం బాధాకరంగా ఉందని గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ గ్రామ ఉపసర్పంచ్ భగవంతు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శ్రీధర్,మాజీ ఎంపిటిసి భర్త రాములు శ్రీనివాసులు నాగరాజు లాలు కురుమన్న శశి రెడ్డి, శ్రీనివాసులు, కురుమన్న, బాలరాజు తదితరులు ఉన్నారు. నిత్యమైన గ్రామ అభివృద్ధి కోసం సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసేవారని అన్నారు. రాజకీయాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలని సంకల్పంతో గ్రామ యువతను మేల్కొల్పడంలో ముందుండేవారని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ స్పష్టం చేశారు. గ్రామంలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా నేనున్నా అనే ఒక ధైర్యాన్ని కల్పించేవారని అన్నారు. నేడు ఒక గ్రామ పెద్దలు కోల్పోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఆయన కలలుగన్న గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజల కు సేవలు ఎలా అందించాలనే లక్షణాలను మాకు నేర్పించాలని ఆయన ఆశయాల కోసం నిరంతరం పూలు చేస్తామని అన్నారు. ఆయన అందించిన రాజకీయ మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగుతామని మాజీ సర్పంచ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల కురుమన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఆయన రాజకీయ ఆశయాలను నిర్వహిస్తామని మాజీ సర్పంచ్ రవీందర్ స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్, బీజేపీలు లోలోపల ఒక్కటే

పాదయాత్ర సమయంలో బొగ్గు గనులను సందర్శించి, కార్మికుల గుండె చప్పుళ్లను స్వయంగా విన్నానని చెప్పారు. ఆనాడే కార్మికులకు మాట ఇచ్చాను---రాబోయేది ఇందిరమ్మ రాజ్యమని, సింగరేణి సంస్థను తెలంగాణ ప్రజల ఆస్తిగా కాపాడుకుంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఏ దోపిడీదారుల కబంధ హస్తాల్లోనూ, డేగలు.. రాబందులు చేతుల్లోనో సింగరేణిని పడనీయమని డిప్యూటీ సీఎం విస్పష్టంగా ప్రకటించారు.

**దేశ చరిత్రలోనే తొలిసారిగా రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా**

కార్మికుల ఆరోగ్యం, భద్రతపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని దేశంలోని మరే ప్రభుత్వానికి లేదని ఆయన పునరుద్ఘాటించారు. దేశంలో ఏ సంస్థలోనూ లేని విధంగా సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ. 1 కోటి 25 లక్షల ప్రమాద బీమాను అందిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఈ పథకం కింద ఇప్పటికే దాదాపు రూ. 40 నుంచి 45 కోట్ల విలువైన చెక్కులను బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమం కేవలం నియామక పత్రాల పంపిణీ మాత్రమే కాదని, కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న నమ్మకం, భరోసా, ధైర్యమని భట్టి విక్రమార్క చెప్పారు.

సింగరేణి సంస్థను గత పదేళ్లుగా దోపిడీ చేసిన బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా ధ్వజమెత్తారు. పొద్దున లేస్తే సాయంత్రం వరకు రోజుకో కట్టుకథ అల్లుతూ, సొంత మీడియా సంస్థల ద్వారా అసత్యాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి కార్మికులకు రూ. 10 లక్షల వరకు మెగా హెల్త్ ఇన్సూరెన్స్‌ను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. గతంలో బోనస్ పంపిణీ చేసేటప్పుడు కేవలం 40,000 మంది పర్మనెంట్ ఉద్యోగులకే ఇచ్చేవారన్నారు. మిగతా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సహాయం బోనస్ అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. సింగరేణి చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు తలా 5,000 చొప్పున బోనస్ ప్రకటించిందని ఆయన గర్వంగా ప్రకటించారు. ఇలాంటి నిర్ణయం తీసుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు.

సింగరేణిని కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీ చేస్తోంది" అంటూ బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేస్తున్న ఆరోపణలను డిప్యూటీ సీఎం తీవ్రంగా ఖండించారు. నేను సూటిగా అడుగుతున్నాను.. ఇవాళ సింగరేణికి నష్టం చేసింది ఎవరైనా ఉన్నారంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మాత్రమే అని చెప్పారు. 135 సంవత్సరాల క్రితం ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన సింగరేణి సంస్థకు, 2014లో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేంతవరకు గోదావరి పరివాహక ప్రాంతంలోని కోల్ బ్లాకులన్నీ సింగరేణికే అప్పగించేవారు. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సింగరేణికి రావలసిన కోల్ బ్లాకులు రాకుండా కుట్రపూరితంగా అడ్డుకున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. దొంగే దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని అన్నారు. సింగరేణిలో బొగ్గు కదలాలన్నా అత్యంత పటిష్టమైన నిఘా వ్యవస్థ ఉందని, అలాంటి సంస్థపై అబండాలు వేస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిధిలోని కోల్ బ్లాకులను తమకు అనుకూలమైన ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలనే దుర్మార్గపు కుట్రతోనే బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. హరీష్ రావు ఒక లేఖ రాస్తారు.. ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి మాట్లాడుతుంటారని.. వీరిద్దరి మధ్య ఉన్న అంతర్గత బంధాన్ని ఎండగట్టారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆస్తుల, వనరుల దోపిడీని గమనించే, అసెంబ్లీ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించారని.. ఇప్పటికైనా అబద్ధాల ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. పదేళ్లు మంత్రిగా చేసిన హరీష్ రావు తన మంత్రి హోదాను మరిచిపోయి రోజుకో అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వాల నిర్వాకం, కొందరు నేతల స్వార్థ ప్రయోజనాల వల్ల తెలంగాణకు తలమానికమైన సింగరేణి సంస్థకు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. సింగరేణి సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనకపోవడం వల్ల సంస్థకు జరిగిన నష్టాన్ని గణాంకాలతో ఆయన లెక్కలతో సహా వివరించారు. కోయగూడెం బ్లాక్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల దాదాపు 67 మిలియన్ టన్నుల బొగ్గును సంస్థ కోల్పోయిందని చెప్పారు. దీని మార్కెట్ విలువ దాదాపు 29,106 కోట్లు ఉంటుందని, తద్వారా సింగరేణికి రావాల్సిన 19,360 కోట్ల లాభం చేజారిపోయిందని మండిపడ్డారు. ఈ బ్లాక్‌ను ఒక ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టారని విమర్శించారు. సత్తుపల్లి బ్లాక్-6 కు ఆనుకుని ఉన్న సత్తుపల్లి బ్లాక్-3 వేలంలో సింగరేణి పాల్గొనకుండా అడ్డుపడ్డారని ఆయన ఆరోపించారు.

సింగరేణి సంస్థను కాపాడుకోవడమే కాకుండా, కార్మికుల న్యాయబద్ధమైన హక్కులన్నింటినీ ఈ ప్రజా ప్రభుత్వం నిలబెడుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొద్దిరోజులుగా జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, కార్మిక లోకానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు దేశంలోని ప్రజాస్వామ్యవాదులందరికీ ఒక పెద్ద హెచ్చరిక అని డిప్యూటీ సీఎం చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసి ఎలాగైనా గెలవాలనుకునే వారికి ఇది ఒక ప్రమాద ఘంటిక అని ఆయన పేర్కొన్నారు. అత్యంత జాగరూకతతో వ్యవహరించి, ప్రజాస్వామ్యాన్ని, ఇక్కడి ఆస్తులను, వ్యవస్థలను కబళించి అన్యాయం చేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీని గాని, వారితో మిలాఖత్ అయి తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఉపేక్షిస్తే ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

వేలాది మంది కార్మికుల చెమట, శ్రమ పునాదులపై నిర్మించబడిన సింగరేణి సౌధాన్ని కూల్చాలని హరీష్ రావు, కిషన్ రెడ్డిల ఆధ్వర్యంలో కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజల వారసత్వ సంపద అయిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం తన గుప్పెట్లోకి తీసుకోవాలని చూస్తోందని, దీనిపై కార్మికులు అత్యంత జాగ్రత్తగా ఉండి వాస్తవాలను గ్రహించాలని కోరారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. డిపెండెంట్ ఉద్యోగాలకు సంబంధించిన సమస్యలపై తక్షణమే నిర్ణయం తీసుకుని, ఈరోజు 335 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందించామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. వారి రోజువారీ నిర్ణయాలలో, కార్యకలాపాలలో ప్రభుత్వం ఎలాంటి జోక్యం చేసుకోదని, ప్రభుత్వానికి దాంతో సంబంధం ఉండదని వివరించారు. దాదాపు 135 సంవత్సరాల క్రితం నిర్ణయించుకున్న నిబంధనల ప్రకారం, ఆ బోర్డు తన స్వయం ప్రతిపత్తితోనే సింగరేణి అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

సింగరేణి కాలరీస్ సంస్థ తెలంగాణ ప్రజల సొంత వనరు అని, ఇది అద్భుతమైన ప్రభుత్వ రంగ సంస్థ అని ఆయన చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన దోపిడీని అరికట్టి, సంస్థను పటిష్టమైన పునాదులపై నిలబెడతామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ?సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో ఈ ప్రజా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయదని భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంత వనరైన సింగరేణిని, ఇక్కడి ప్రజలకే చెందేలా పటిష్టమైన పునాదులు వేస్తాం. ఈ ప్రజా ప్రభుత్వం ఉన్నంత కాలం.. పొరపాటున కూడా ఇందులోకి గద్దల్ని, డేగల్ని, దళారుల్ని, దోపిడీదారుల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంకరేజ్ చేయదు, రానివ్వదు. సింగరేణి కాలరీస్‌ను నిలబెట్టడం కోసమే ఈ ప్రభుత్వం నిలబడుతుంది" అని స్పష్టం చేశారు.

**ప్రజాస్వామ్యయుతంగా సమస్యల పరిష్కారం**

భవిష్యత్తులో కార్మికులకు గానీ, యాజమాన్యానికి గానీ ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని అత్యంత ప్రజాస్వామ్యయుతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అవసరమైతే ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, ఆ కమిటీలలో కార్మికులను భాగస్వాములను చేస్తామని పేర్కొన్నారు. కార్మికుల భాగస్వామ్యంతో కూడిన ఒక విధానపరమైన నిర్ణయాన్ని ఆలోచించి, స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే.. దాన్ని అత్యంత ప్రజాస్వామ్యయుతంగా అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.



## పార్టీ సభ్యత్వ నమోదు పండుగలా జరగాలి

### -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, జూన్ 13, (విజన్ ఆంధ్ర) బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు పండగల జరగాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నిర్వహించిన బోథ్ మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని కోరారు. గ్రామాలు, వార్డులు, మండల కేంద్రాల్లో విస్తృత ప్రచారం చేపట్టి ప్రతి ఇంటికి బీఆర్ఎస్ సిద్ధాంతాలను తీసుకెళ్తూ సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు అత్యంత కీలకమని అన్నారు. ప్రతి కార్యకర్త ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పించాలని నాయకులను కోరారు. బీఆర్ఎస్ కుటుంబాన్ని మరింత విస్తరించే లక్ష్యంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**భూక్య సంపత్ నాయక్..**

**బిజెపి హుస్నాబాద్ మండలం అధ్యక్షుడు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్13 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తయి దిగ్విజయంగా కొనసాగుతున్న సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు హుస్నాబాద్ మండల రూరల్ అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో పొట్లపల్లి, మహమ్మదాపూర్, మీర్జాపూర్, బల్లు నాయక్ తండ, పందిళ్ళ, వంగరామయ్యపల్లి గ్రామాల్లో ‘‘స్వచ్ఛ పాఠశాల’’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్ మండలలోని అన్ని గ్రామాల పాఠశాలల ప్రాంగణం, స్కూల్ గ్రౌండ్స్, తరగతి గదులు మరియు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ ప్రత్యేక శుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, స్వచ్ఛమైన పాఠశాల, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని నాయకులు పేర్కొన్నారు.

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పాఠశాల, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు స్వచ్ఛతపై అవగాహన పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లావుడియా ధన్ సింగ్, పుట్ట కొమురయ్య, అనిల్, రాజు, చరణ్, కనకయ్య, లావుడియా రాజన్ నాయక్, ఇస్లావత్ తిరుపతి, బొల్లి సుధాకర్, బొల్లి శ్రీనివాస్, రవీందర్, రత్నాకర్ రెడ్డి, పిట్టల సంతోష్, కన్నె శంకర్, చంద్రశేఖర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, అయోధ్య రామిరెడ్డి, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సు యాత్రను ప్రారంభించిన పెంట్లవెల్లి కాంగ్రెస్ మండల నాయకులు

కొల్లాపూర్ జూన్ 13 : (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ఫలిస్తుంది – తెలంగాణ గెలుస్తుంది అని పెంట్లవెల్లి మండల పార్టీ అధ్యక్షులు గోపి నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్ గౌడు లు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పార్లమెంట్ మెంబర్ ఎంపీ మల్లు రవి గారి నాయకత్వంలో ప్రజాపాలన – ప్రగతి నివేదిక బస్సుయాత్రకు పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్ గౌడు, మండల అధ్యక్షులు గోపి నాయకులు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సు యాత్రను జూన్ 2 నుండి జూలై 2 వరకు కొనసాగుతుంది అని, ఈ బస్సు యాత్ర కార్యక్రమాన్ని అల్లంపూర్, కల్వకుర్తి మీదుగా నాగర్ కర్నూల్, కొల్లాపూర్, పెంట్లవెల్లి మీదుగా రావడం జరిగింది వాళ్ళ అన్నారు. అలాగే పెంట్లవెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బస్సు యాత్రను ప్రారంభించారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వారి



ప్రసంగాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపి నాయక్ , పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ , మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్ గౌడ్ , కొండూరు మాజీ ,తాజా ,సర్పంచులు గోపాల్ నాయుడు, ధర్మ తేజ ,సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మర్పల్లిలో పత్తి విత్తనాలు నాణ్యమైనవేనా..?

**- నిబంధనలు పాటించని విత్తన, ఎరువుల దుకాణాలపై చర్యలు కరువు**

**- రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు**

**- తనిఖీలు మరిచిన వ్యవసాయ శాఖ అధికారులు**

మర్పల్లి, జూన్ 13: వానాకాలం ప్రారంభం కావడంతో మర్పల్లి మండల రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. పత్తి, కంది తదితర పంటల సాగు కోసం రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు దుకాణాల బాట పడుతున్నారు. అయితే మండలంలో విక్రయిస్తున్న పత్తి విత్తనాల నాణ్యతపై రైతుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఏడాది వేల రూపాయలు ఖర్చు చేసి విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతులు నకిలీ, నాసిరకం విత్తనాల బారిన పడి నష్టపోతున్నారు. మొలక శాతం తగ్గడం, దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొంటోంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలను కేవలం నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల వ్యాప్తంగా అనేక విత్తన, ఎరువుల దుకాణాల లో విత్తనాల నాణ్యత, గడువు, బిల్లుల జారీ, ధరల నియంత్రణ వంటి అంశాల్లో తనిఖీలు జరగాల్సి ఉన్నప్పటికీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని అంటున్నారు. మరోవైపు రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నాసిరకం విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తమై మండలంలోని విత్తన, ఎరువుల దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## బూత్ స్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం

**-హుజురాబాద్‌లో బీఎల్ఏల అవగాహన, శిక్షణ సదస్సులో కూన శ్రీశైలం గౌడ్**

**-ఎన్నికల నిర్వహణలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకం**

**-ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపు**

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన**



కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర): హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతాప్ సాయి రెడ్డి గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) అవగాహన మరియు శిక్షణ సదస్సు ఉత్సాహభరితంగా జరిగింది. హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఎల్ఏ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఆయన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంలో బూత్ స్థాయి ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేయాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని, ఓటరు జాబితాల పరిశీలనలో చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. నకిలీ ఓటర్ల తొలగింపు, అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియలో అధికారులు, బూత్ లెవల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. రానున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచ్‌లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సులో బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధతపై నాయకులు కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేతో....

# చిట్ చాట్

### నేడే "డయల్ యువర్ వైరా ఎమ్మెల్యే"



కారేపల్లి, జూన్ 14(విజన్ ఆంధ్ర) డయల్ యువర్ వైరా ఎమ్మెల్యే పేరుతో వైరా నియోజకవర్గ సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు ఆదివారం ఉదయం 11 గం.నుండి 12 గంటల వరకు తమ ప్రాంత సమస్యలపై 8520914577 ఫోన్ చేసి నేరుగా ఎమ్మెల్యేతో మాట్లాడవచ్చు. పైన సూచించిన నిర్ణీత సమయంలో మాత్రమే ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు ఆస్కారం ఉన్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని క్యాంప్ కార్యాలయం తెలియవరిచింది. సమస్యలపై అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ సమస్యలు పరిష్కృతం కాక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు.

## మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుంది

### పల్పనూర్ గ్రామపంచాయతీ సభ్యులు హరీష్

విజన్ ఆంధ్ర హత్నూర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతుంది రాబోయే 2028 లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పల్పనూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు హరీష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో తీవ్ర విఫలమైందని రెండు సంవత్సరాల నర గడుస్తున్న వృద్ధులకు వితంతువులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర విఫలమైందని ఆయన అన్నారు 2028 లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడుతుందని హరీష్ అన్నారు

## దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో

# ఘనంగా పేరేడ్ కార్యక్రమం

**-రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఆకట్టుకున్న వేడుక**

**-బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జీ, రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు హాజరు**

**-మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలతో కలిసి పాల్గొన్న రావుల శేషగిరి**

**-జాతీయ భద్రత, దేశభక్తి స్ఫూర్తిని చాటిన కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర ):దుండిగల్‌లోని ఎయిర్ ఫోర్స్ అకాడమీ లో భారత రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సందర్భంగా నిర్వహించిన పేరేడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు బీజేపీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ జి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రవు , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ప్రముఖ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ రక్షణలో సాయుధ దళాల సేవలను కొనియాడుతూ



నిర్వహించిన ఈ పేరేడ్ కార్యక్రమం దేశభక్తి భావాలను మరింత పెంపొందించేలా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సేవా తత్వం, దేశ భద్రత పట్ల వారి అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి

### హుస్నాబాద్ మండల విద్యాధికారి బండారి మనీల

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని హుస్నాబాద్ బాలుర జడ్పీ హైస్కూల్లో కాంప్లెక్స్ హెచ్ఎం కె. వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలలోని వంట పాత్రల పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వ విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం తయారు చేసే విధానాలపై వంట కార్మికులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆహారం తయారీ సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, వంట పాత్రలను పరిశుభ్రంగా నిర్వహించడం, తాగునీటి స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



మండల విద్యాధికారి బండారి మనీలా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పోషకాహార ప్రమాణాల మెరుగుదలకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, వంట కార్మికులు పాల్గొన్నారు.

# చిన్న వర్షానికే చీకట్లు.. ముందస్తు చర్యలు ఎక్కడ?

**- "బిల్లుల వసూళ్లలో జోరు.. విద్యుత్ సరఫరాలో ఎందుకీ నిర్లక్ష్యం?"**

**- చిన్న వర్షానికే గంటల తరబడి కరెంట్ కట్**

మర్పల్లి, జూన్ 14 (విజన్ ఆంధ్ర):మండలంలో వర్షాకాలం ఆరంభంలోనే విద్యుత్ సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈదురు గాలులు, జోరు వర్షాలకు విద్యుత్ తీగలపై ఉన్న చెట్ల కొమ్మలు విరిగి పడటం, తీగలు తెగిపోవడం వంటి ఘటనలతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. శనివారం దాదాపు నాలుగు నుంచి ఐదు గంటల పైబడి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కనీసం ఐదారు గంటలు విద్యుత్ అంతరాయం ఏర్పడితే ముందస్తు సమాచారం కూడా వినియోగదారులకు లేకపోవడంతో సతమతమయ్యారు. వర్షాకాలానికి




ముందే తీసుకోవాల్సిన నివారణ చర్యలను విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడెక్కడ విద్యుత్ లైన్లకు ప్రమాదం పొంచి ఉందో గుర్తించి, చెట్ల కొమ్మల తొలగింపు, బలహీనమైన స్తంభాల మరమ్మతులు, పాత తీగల మార్పిడి వంటి పనులు ముందుగానే చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా సరైన చర్యలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొద్దిపాటి వర్షానికే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిన్నారులు, వృద్ధులు, విద్యార్థులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో విద్యుత్ లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ బిల్లుల వసూళ్లలో చూపుతున్న చురుకుదనాన్ని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు చూపడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, వర్షాకాలంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితుడికి

# ఎల్‌ఓసి మంజూరు

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



కారేపల్లిజూన్ 14 (విజన్ ఆంధ్ర) కిడ్నీ,లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మాలోత్ కిషన్ కు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ బాసటగా నిలిచారు. రూ. రెండున్నర లక్షల రూపాయలను మంజూరు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మాలోత్ కిషన్ లివర్,కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతూ ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ సర్పంచ్ జి.వరలక్ష్మి విషయాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు తెలపడంతో సానుకూలంగా స్పందించారన్నారు. తక్షణమే బాధితునికి సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచ్ వరలక్ష్మి,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కోట్లు పెట్టినా దొరకని నిజమైన సంతోషం..

## – ఉపాధి హామీ పనిలోనే వృద్ధ దంపతుల షష్టిపూర్తి..

## –గుండెల్ని హత్తుకుంటున్న పెండ్లి వేడుక!



భూపాలపల్లి జిల్లా రేగొండ జూన్13 (విజన్ ఆంధ్ర)నిజమైన సంతోషం కోట్లు ఖర్చు పెడితే రాదు.. ఆత్మీయుల మధ్య గడిపే ఆనంద క్షణాల్లోనే దొరుకుతుంది. నేటి సమాజంలో పెళ్లిళ్లు, వేడుకలు అంటేనే లక్షల రూపాయలు మంచినీళ్లలా ఖర్చు చేస్తూ ఆర్భాటంగా చేసుకునే రోజులివి.. అలాంటి రోజులలో సాధారణ కూలీ దంపతుల షష్టిపూర్తి వేడుక ఎలా ఉంటుంది.! వాళ్ళ కళ్ళలో నిజమైన ఆనందం...ఖరీదైన ఫంక్షన్ హాళ్లు, వందలాది బంధువుల కోలాహలం, రకరకాల విందు భోజనాలు ఉంటేనే పండుగ అనుకునే కాలంలో.. ఓ నిరుపేద జంట మాత్రం తమ నిరాడంబరతతో అందరికీ గొప్ప ఆదర్శంగా నిలిచింది.. డబ్బు కంటే మనుషుల మధ్య ఉండే ప్రేమానురాగాలే ఎంతో గొప్పవని నిరూపిస్తూ ఉపాధిహామీ పని ప్రదేశంలోనే తమ షష్టిపూర్తి (పెళ్లి )వేడుకను జరుపుకొని గుండెల్ని హత్తుకునేలా చేసింది. ఆడంబరాలకు ఏమాత్రం తావు లేకుండా జరిగిన ఈ వేడుక ఇప్పుడు ప్రతి ఒక్కరినీ లోతుగా ఆలోచింపజేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేగొండ గ్రామ శివారులో ఈ వేడుక జరిగింది.. రేగొండ కు చెందిన వృద్ధ దంపతుల వివాహ బంధం విజయవంతంగా 60 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకుని, తోటి ఉపాధిహామీ కూలీలు పని ప్రదేశంలోనే వారికి ఘనంగా 'షష్ఠిపూర్తి'(పెళ్లి వేడుక) నిర్వహించారు.?ఉపాధి పనులు ముగిసిన వెంటనే, సాంప్రదాయ పద్ధతిలో వృద్ధ దంపతులను దండలు మార్పించి మళ్లీ పెళ్లి వేడుక జరిపించారు. తోటి కూలీల చప్పట్లు, కేరింతల మధ్య నూతన వధూవరుల్లా మెరిసిన ఆ వృద్ధ దంపతులను స్థానిక యువకులు చాక్లెట్స్ పంచి అవే మిఠాయిలు, విందు భోజనంలా అభినందించారు. ఆ వృద్ధ దంపతుల వీడియో సామాజిక మధ్యమాల్లో ట్రోల్ అవుతుండగా వీడియోస్ చుసిన ప్రజలు సంతోషాన్ని వెక్తం చేస్తున్నారు.. ఆడుతూ పాడుతూ పని చేస్తే అలుపు సోలుపు ఏమి ఉండదంటూ నేటి యువతకు మంచి సందేశాన్ని అందిస్తున్నారు...

# కార్మిక సంక్షేమంలో రాజీపడేది లేదు

## - ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటాం... కాపాడుకుంటాం...

## - సింగరేణి సంస్థ - తెలంగాణ ప్రజల ఆస్తి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 13,(విజన్ ఆంధ్ర ) : సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో వైద్య పరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి., ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి, భూపాలపల్లి, వైరా నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, సత్యనారాయణ, మలోత్ రాందాస్ నాయక్, సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని, సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని, ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ కొరకు 70 కోట్ల రూపాయలు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు 74 కోట్ల 40 లక్షల రూపాయలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.



వైద్యపరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన 335 మంది అర్హత గల అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో మరింత మంది అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకుందాం అని, తెలంగాణ ఆస్తిగా తీర్చిదిద్దుదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల బీమా అందించడం జరుగుతుందని, 30 వేల మంది ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి బోనస్ అందించామని తెలిపారు. కోల్ బ్లాక్స్ లలో పూర్తి నిఘా వ్యవస్థ మధ్యలో పని జరుగుతుందని, తెలంగాణ వనరులను కాపాడతామని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని శాసనసభ్యులతో మాట్లాడి కార్మిక సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి మాట్లాడుతూ సింగరేణి సంస్థను, తెలంగాణ నల్ల బంగారం బొగ్గును కాపాడుకుందాం అని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ విషయంలో పారదర్శకంగా ముందుకు వెళదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయలతో పాటు ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి 40 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ లాభాలలో సింగరేణి కార్మికులతో పాటు ఒప్పంద కార్మికులకు లాభాల వాటా అందించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నియామక పత్రాలు అందుకున్న 335 మందిలో 117 మంది మంచిర్యాల జిల్లాకు చెందిన వారు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థలో మారుపేరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఒక కమిటీని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని, బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సింగరేణి ప్రాంతాలలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నులు వెసలుబాటు కల్పించాలని, జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో గల శ్రీరాంపూర్ ప్రాంతంలో అర్హులకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ 1992లో సింగరేణి సంస్థను 450 కోట్ల రూపాయలకు బి ఐ ఎఫ్ ఆర్ క్రిందకు పంపించడాన్ని ఆనాడు గడ్డం వెంకటస్వామి అడ్డుకొని కాపాడారని గుర్తు చేశారు. కార్మికులకు సింగరేణి లాభాలలో వాటా ఇప్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హులైన సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి సంస్థ అధికారులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

# మురళి మెమోరియల్ అకాడమీలో మూడో పిచ్ ప్రారంభం

## బెల్లంపల్లిలో అండర్-14, అండర్-17 క్రికెట్ పోటీలు



బెల్లంపల్లి, జూన్ 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ నిర్మించిన మూడో క్రికెట్ పిచ్‌ను శుక్రవారం రాత్రి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ప్రాంతంలో క్రికెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యువ క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

క్రికెట్ అభివృద్ధికి మురళి మెమోరియల్ అకాడమీ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. అకాడమీకి అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని పేర్కొన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ, ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-14, అండర్-17 క్రికెట్ పోటీలను ఈసారి బెల్లంపల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో స్థానిక యువ క్రికెటర్లకు తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యుడు నాతరి స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, బెల్లంపల్లి ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజేష్, న్యాయవాది నల్లుల సంగీత, అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్, గౌతమ్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాంబవంతుని గుడి స్థలంపై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని దళిత సంఘాల డిమాండ్**

**స్థలాన్ని రక్షించేందుకు ఐక్యంగా పోరాడతామని హెచ్చరిక**

**చర్యలు తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్న నాయకులు**

కుత్బుల్లాపూర్, జూన్ 13 (విజన్ ఆంధ్ర ): జగద్గిరిగుట్టలోని జాంబవంతుని గుడి స్థలాన్ని కబ్జా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తూ, ఆ స్థలాన్ని పరిరక్షించేందుకు దళిత సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తాయని నాయకులు హెచ్చరించారు. ఈ అంశంపై శనివారం నిర్వహించిన సమావేశంలో పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాంబవంతుని గుడి స్థలంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని విక్రయించి నిర్మాణాలు చేపట్టడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఈ విషయమై ఇటీవల కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టినప్పుడు రెవెన్యూ అధికారులు వాటిని తొలగించారని గుర్తు చేశారు. అయినప్పటికీ మళ్లీ మళ్లీ కబ్జా యత్నాలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాంబవంతుని గుడి స్థలంపై ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరారు. లేనిపక్షంలో



దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జాంబవంతుని గుడి స్థలాన్ని విక్రయించేందుకు లేదా కబ్జా చేసేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దొరవి బాబు, రాములు, ఎంఆర్పీఎస్ నాయకులు అల్వాల భాస్కర్, ఆర్టీసీ బాబు, ముఖేష్, రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీగెట్ దరఖాస్తుల గడువు జూన్ 15 వరకు పొడిగింపు




బెల్లంపల్లి, జూన్ 13 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న సీపీగెట్-2026 దరఖాస్తుల గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఉన్నత విద్యాశాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం సమన్వయంతో నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీగెట్) నోటిఫికేషన్‌లో సవరణలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎంఏ ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ కోర్సులకు ఏ విభాగంలోనైనా డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని, ఎం.కామ్ కోర్సుకు మాత్రం బీకాం పూర్తిచేసిన వారు మాత్రమే అర్హులని వివరించారు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9959269975 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.





# వార్డులో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

## -13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక

తాండూరు, జూన్ 13(విజన్ ఆంధ్ర): వార్డులో ప్రజల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు 13వ వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ పేర్కొన్నారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని 13వ వార్డులో మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాసరెడ్డి మరియు స్థానిక నాయకుల సూచనలు సలహాలతో వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వార్డు కౌన్సిలర్ సురేష్ నాయక్ తెలిపారు. అందులో భాగంగా శనివారం వార్డులోని మురుగునీటి కాలువలు, మరియు డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేయించారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా, కాలనీ లో జలదిగ్బంధం ఏర్పడకుండా ప్రత్యేక దృష్టి సారిస్తూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి శానిటేషన్ పనులను వేగవంతంగా చేపడుతున్నట్ల తెలిపారు. వర్షాకాలంలో వార్డు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకుంటూ వార్డు అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం అందరి సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అవార్డు నాయకులు రమేష్, అబ్దుల్ అజీజ్, తదితరులు ఉన్నారు.

# వంటేరు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గులాబీ అధినేత కెసిఆర్

గజ్వేల్, 13 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం నాడు వారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి కెసిఆర్ ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ప్రతాప్ రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. వంటేరు ప్రతాప్ రెడ్డి వెంట వారి తనయుడు, యువనేత వంటేరు విజయవర్ధన్ రెడ్డి కూడా ఉ న్నారు.





## ఆటో కార్మికుల సమస్యలపై పది డిమాండ్లతో ఎమ్మెల్యేకు బీఆర్టీయూ ఆధ్వర్యంలో వినతి

బెల్లంపల్లి, జూన్ 13 విజన్ ఆంధ్ర : ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పది డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బీఆర్టీయూ నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి శనివారం అందజేశారు.

ఈ సందర్భంగా బీఆర్టీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ తాండూర్ మండల ఆటో కార్మికుల కోసం ఆటో భవన్ నిర్మాణానికి 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే ఎన్నికల హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రమాదాలు, అనారోగ్యంతో మృతిచెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ. 20 లక్షల నష్టపరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలోని ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యలను రానున్న శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా నాయకులు రత్నం శ్రీనివాస్, వేల్పుల శంకర్, పిల్లి ఆనంద్‌తో పాటు తాండూర్, బెల్లంపల్లి ప్రాంతాలకు చెందిన ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సంక్షేమానికి ప్రాధాన్యత

### కూలీలతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి కరీంనగర్‌కు వెళ్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్గమధ్యంలో ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల పురోగతి, పనుల నిర్వహణ విధానం, వేతనాల చెల్లింపులు, పని పరిస్థితులు తదితర అంశాలపై కూలీలతో మాట్లాడారు. పనులు చేస్తున్న ప్రదేశాలను పరిశీలించిన అనంతరం మంత్రి, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం కూలీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



# సామాజిక న్యాయం, రాజ్యాధికారమే లక్ష్యం

### భూపాలపల్లి జిల్లా సభను విజయవంతం చేయాలి

### బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ పిలుపు

మల్హర్, జూన్ 13 విజన్ ఆంధ్ర : ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో,బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచర్ల లో శనివారం బిసి, ఎస్సీ, ఎస్టీ జాక్ సమావేశ కార్యక్రమం జరిగింది. "సామాజిక న్యాయం -- రాజ్యాధికారం" లక్ష్యంగా ఈ నెల 26వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి , ఎస్సీ , ఎస్టీ –జాక్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్, కో–ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ మాట్లాడారు. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత వెనుకబడిన వర్గాల జీవితాల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ, పూర్తి స్థాయి సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత ఇంకా అందలేదని వారు పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాభా నిష్పత్తి మేరకు అవకాశాలు, వాటా, రాజ్యాధికారం దక్కాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో



చైతన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా జూన్ 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ –జాక్ జిల్లా కో–కన్వీనర్లు అజ్మీరా సమ్మయ్య నాయక్, జోగుల సమ్మయ్య, చిన్నతూండ్ల ఉపసర్పంచ్ పులిగంటి రాములు, మాజీ సర్పంచి సమ్మయ్య, సుంకరి రాణి, మాజీ సర్పంచ్ మొగిలి, బండి రాజన్న, మీరా, చంద్రు నాయక్, చెక్కు లక్ష్మయ్య, అజ్మీర దేవేందర్, మాజీ సర్పంచ్ పులిగంటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ధారా నియామకం

దమ్మపేట జూన్ 8 (విజన్ ఆంధ్ర ):

దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త దమ్మపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దారా మల్లికార్జునరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా రామభద్రరావు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న ధారా మల్లికార్జునరావుకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు దక్కడం దమ్మపేట మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆయన మరింత సమర్థవంతంగా సేవలందించి



సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అత్తులూరి పోసి వెంకట సీతారామరాజు, మండవల్లి సురేష్, చారు గుండ్ల ప్రదీప్,దొడ్డా వినోద్ కుమార్ తదితరులు పాల్గొని దారా మల్లికార్జునరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సైలను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు

మల్హర్, జూన్ 13 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండల పరిధిలోని కొయ్యూరు నూతన ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ కుమార్, ఎస్సై-2 కళ్యాణ్‌లను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ, తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైలకు వారు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని పలు సమస్యలను, శాంతిభద్రతల పరిస్థితులను ఎస్సైల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై సమీక్ష

మందమర్రి, జూన్ 13 (విజన్ ఆంధ్ర) : ఏరియాలోని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలపై జిఎం రాధాకృష్ణ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏరియాలో నడుస్తున్న వాహనాల పూర్తి వివరాలను జీఎం ట్రాన్స్‌పోర్ట్ రామనాథం అడిగి తెలుసుకున్నారు. సొంత,అద్దె వాహనాల స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మందమర్రి ఏరియా పర్యటనకు వచ్చిన ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి రఘూ,డీజీఎం పర్సనల్ అశోక్,ఏజీఎం ప్రసాద్,ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.






# గిరిజన విద్యా వ్యవస్థకు 'కార్పొరేట్' గ్రహణం..!!

**విద్య వ్యాపార వస్తువుగా మారటంతో గిరిజన సమాజం మరింత వెనుకబడనుందా..? రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం గిరిజనులకు న్యాయం జరుగుతోందా అసలు..!!**

**- ఏజెన్సీలో అక్షర వ్యాపారం**
**- ఫీజుల 'రక్కసి' కోరల్లో గిరిజన బిడ్డల భవిష్యత్తు**
**- గిరిజన గుండెల్లో 'ఫీజుల' మంట**
**- ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై అధికారుల గురక..!**

టేకులపల్లి, జూన్ 13 (విజన్ ఆంధ్ర) : గిరిజనుల భూములు, హక్కులను కాపాడేందుకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్న 1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పుడు మరో ప్రమాదం మెల్లగా విస్తరిస్తోంది. అది ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ. ఒకప్పుడు గిరిజన పిల్లలు పాఠశాలకు వెళ్లడమే పెద్ద సవాలుగా ఉండగా, ఇప్పుడు చదివించాలంటే వేల నుంచి లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తల్లిదండ్రులను కలవరపెడుతోంది. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నప్పటికీ, ఆంగ్ల మాధ్యమం, కార్పొరేట్ విద్య, మెరుగైన భవిష్యత్తు అనే ఆకర్షణతో అనేక కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నాయి. ఇదే పరిస్థితిని అవకాశంగా మలుచుకున్న కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల రూపంలో భారీగా వసూళ్లు చేస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అడ్మిషన్ ఫీజు, పరీక్షల ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, ఇలా పేరు ఏదైనా కావచ్చు కానీ చివరికి తల్లిదండ్రుల జేబుకే చిల్లు పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని చోట్ల ఒక్క విద్యార్థిపై ఏడాదికి రూ.30 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చు అవుతోందని చెబుతున్నారు. ఇది రోజువారీ కూలి, చిన్న రైతు కుటుంబాలకు పెను భారంగా మారింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువ కుటుంబాలు వ్యవసాయం, కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. అలాంటి కుటుంబాలు పిల్లల చదువుల కోసం అప్పులు చేయడం, బంగారం తాకట్టు పెట్టడం, వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం వంటి పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. విద్య కోసం అప్పు చేసి, ఆ అప్పు తీర్చేందుకు మరో అప్పు చేసే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందాల్సి ఉండగా, విద్య ఇప్పుడు సామాన్యుడికి అందని వస్తువుగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేదరికాన్ని తరిమికొట్టాల్సిన విద్యే ఇప్పుడు పేద కుటుంబాలను మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం నిబంధనలు రూపొందించినప్పటికీ, వాటి అమలు క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఏడాది ఫీజుల పెంపుపై ఫిర్యాదులు వస్తున్నా, ముందస్తు తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుమతులు ఒకటి, వసూళ్లు మరొకటి అన్నట్లుగా పరిస్థితి మారిందని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. దీనిపై విద్యా హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు, మండల విద్యాధికారి కార్యాలయం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాయి.

ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలల ఫీజు నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టాలని, తల్లిదండ్రుల కమిటీల అభిప్రాయాలు తీసుకోవాలని, అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే పాఠశాలల యాజమాన్యాలు మాత్రం విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల జీతాలు, నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల ఫీజులు పెంచాల్సి వస్తోందని వాదిస్తున్నాయి. కానీ ఫీజుల పెంపు పేరుతో తల్లిదండ్రులపై అనవసర భారం మోపడం సమంజసం కాదని ప్రజలు అంటున్నారు.
గిరిజనుల భూములను కాపాడేందుకు 1/70 చట్టం ఉన్నట్లే, గిరిజన పిల్లల విద్యను దోపిడీ నుంచి కాపాడేందుకు కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య కూడా వ్యాపార వస్తువుగా మారిపోయే ప్రమాదం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రైవేట్ స్కూల్ వద్దు -- ప్రభుత్వ స్కూల్ ముద్దు
**- తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా**



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మా తెలిపారు. అధిక ఫీజులతో తల్లిదండ్రులపై భారం మోపుతున్న ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ స్కూల్ వద్దు -- ప్రభుత్వ స్కూల్ ముద్దు అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

### అధిక ఫీజుల భారం మోయలేకపోతున్నాం
**-- ధరావత్ సురేష్ నాయక్.**



ప్రైవేట్ పాఠశాలలు వివిధ పేర్లతో భారీ ఫీజులు వసూలు చేయడం వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల విద్య కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. టేకులపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఫీజుల పెంపుపై పారదర్శకత ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ప్రైవేట్ పాఠశాలల ఫీజు నిర్మాణాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై పర్యవేక్షణ పెంచి అక్రమ వసూళ్లను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

### ఎంఈఓ స్పందించాల్సిందే -- తల్లిదండ్రుల డిమాండ్

టేకులపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్ల వ్యవహారంపై మండల విద్యాధికారి (ఎంఈఓ) జగన్ వెంటనే స్పందించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని మండలంలోని నాలుగు ప్రైవేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే భారీ ఫీజులు, అదనపు రుసుముల పేరుతో తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి, గిరిజన కుటుంబాలు ఈ భారాన్ని భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ప్రైవేట్ పాఠశాలల ఫీజు నిర్మాణంలో పారదర్శకత తీసుకురావడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నాలను అరికట్టకపోతే అనేక మంది విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఎంఈఓ జగన్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ఫీజుల దందాకు అడ్డుకట్ట వేయాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వర్గల్ క్షేత్రంలో... వైభవంగా శని త్రయోదశి మహోత్సవం...

**విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం... - భక్తులతో కిటకిటలాడిన శంభూగిరి కొండలు**

గజ్వేల్ నియోజకవర్గం, 13 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : వర్గల్ క్షేత్రంలో శని త్రయోదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ శనీశ్వర భగవానుడికి ప్రత్యేక పూజలు, తిల తైలాభిషేకాలు, అర్చనలు నిర్వహించి మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారికి తిల, తైలాభిషేకం నిర్వహించగా, కుంభ మీన, మేష, ధనుస్సు సింహ రాశుల వారు తైలాభిషేకంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. అలాగే శ్రీ విద్యాధరి, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ చంద్రమౌళీశ్వర, శ్రీ శశీబులింగేశ్వర క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడగా, అమ్మవారి నామస్మరణతో శంభూగిరులు మార్మోగాయి.

